క్లుప్తంగా

ఉమాకవికి ఉగాది పురస్కారం



ఉమాకవిని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జాతీయ శతాధిక ఉగాది సమ్మేళనంలో భాగంగా శ్రీకాకుళం సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షుడు డాక్టర్ బోగెల ఉమాకవికి ఉగాది పురస్కారం లభించింది. కోనసీమ జిల్లా అమలాపురం సర్ సి.వి.రామన్ కళాశాలలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో మొదటి ఆవృతానికి గ్రూపు లీడర్‌గా ఇచ్చి గౌరవించారు. ఈయన చదివిన 'ఉగాది వచ్చింది' అనే కవిత అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ, అంతర్జాతీయ అధ్యక్షుడు కె.ప్రతాప్ లలిత, కె.రమాపతి, మోటూరి నారాయణరావు, పాలక దేవానంద్, బి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



బహుమతులతో విద్యార్థులు

ఎచ్చెర్ల: పుస్తకాలు చదివితే విజ్ఞానంతో పాటు మనసు ఆహ్లాదకరంగా ఉంటుందని లైబ్రేరియన్ ఎం.చంద్రశేఖరరావు తెలిపారు. ఆదివారం ధర్మవరం శాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహానుభావుల జీవితచరిత్రలను చదివి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కథల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన సాధు సుస్మిత, రుప్ప గ్రీష్మ, బి.శ్రీవాణిలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయణ, సూరిబాబు, మహేష్, జగదీష్, సురేష్, మధు, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.

వృద్ధులకు నేత్ర పరీక్షలు



కంటి శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సాయిభక్తులు

శ్రీకాకుళం కల్చరల్: హయాతినగరంలోని కిల్లాన చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి వైద్యులు సుమారు 150 మందిని పరీక్షించి పలువురిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ నారాయణరావు, కిల్లాన మాధవరావు, కిల్లాన ఫల్గుణరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిల్లాన భోజ్‌కుమార్, కొర్నాన వెంకటరమణ, శంకర్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ టి.రామారావు, ఆర్గనైజర్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత ఔదార్యం



శంకర్‌కు నగదు అందజేస్తున్న శ్రీనివాసరావు

లావేరు: వెంకటాపురం గ్రామానికి చెందిన నాజాన శంకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పెదకొత్తకోటకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మేడబోయిన శ్రీనివాసరావు ఆదివారం శంకర్‌ను పరామర్శించి రూ.7వేల ఆర్థిక సాయం అందజేశారు.

టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని శ్రీకాకుళం రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజగోపాలరావు అన్నారు. రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆర్ అండ్ ఏసీ టెక్నీషియన్స్‌కు ఇన్వెర్టర్ ఎయిర్ కండీషన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు ఐ.వి.సత్యం, బి.గిరిబాబు, కార్యదర్శి కె.ప్రభాకరరావు, గౌరవ సలహాదారు డి.మోహన్‌రావు, కోశాధికారి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతో పారదర్శక పాలన

- తండ్రి ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి
- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రి ధర్మాన



పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



మంత్రి ధర్మాన సమక్షంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ శంకరరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయసాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు, పేదోడు ధనికులు అనే తారతమ్యాలు లేకుండా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని స్థాపించారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రీకాకుళం టౌన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పారదర్శకంగా అవినీతిలేకుండా పాలన అందిస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని చెప్పారు. గతంలో పాలించిన కొన్ని రాజకీయ పార్టీలు వైఎస్సార్ సీపీ తప్పు చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టాలన్నారు. పార్టీ అజెండాను వివరిస్తూ, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మరింత అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజవర్గ పరిశీలకుడు, మాజీ ఎంపీ డి.వి.జి.శంకర్‌రావు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మెంటాడ వెంకట పద్మావతి, పైడిశెట్టి జయంతి, అంబటి శ్రీనివాసరావు, సాధు వైకుంఠరావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, డాక్టర్ పైడి మహేశ్వరరావు, పొన్నాడ రుషి, చల్లా శ్రీనివాసరావు, మండవిల్లి రవి, అంధవరపు ప్రసాద్, ఊణ్న నాగరాజు, ఖాన్, మూకళ్ల తాతబాబు, రఫీ, చల్లా అలివేలు మంగ, పి.సుగుణారెడ్డి, టి.కామేశ్వరి, అంధవరపు సంతోష్, పీస గోపి, అలుగుబెల్లి నాగభూషణరావు, మూకల్ల తాతబాబు పాల్గొన్నారు.

- ప్రజల కష్టాలు తీర్చేందుకే..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేదల కన్నీళ్లు తుడిచి ఆకలి తీర్చేందుకు ఏర్పాటైన పార్టీ వైఎస్సార్‌సీపీ అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విజయ మాట్లాడుతూ చంద్రబాబులా ఎవరో పెట్టిన పార్టీని దొంగిలించి రాష్ట్రాన్ని దోచుకున్నట్లు కాకుండా రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ వైఎస్సార్‌సీపీ అని గుర్తు చేశారు. మాజీ కేంద్రమంత్రి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలను ఆదుకున్నది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, డాక్టర్ దానేటి శ్రీధర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిమ్మ రాజశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మార్పు పృథ్వీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ చల్లా అలివేలు మంగ, అంధవరపు ప్రసాద్, మండవల్లి రవి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుగుణా రెడ్డి, నందిగా ఎంపీపీ శ్రీరామమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలకృష్ణ, మహమ్మద్ సిరాజుద్దీన్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాలం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

- రణస్థలం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి సకలజనులకు సంపూర్ణ న్యాయం జరుగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, నాయకులు కింతలి రమేష్‌బాబు, బవిరి రమణ, చిత్రి విజయకుమార్, చిత్రి విజయకుమార్, దుమ్ము యర్రయ్య, పాశపు ముకుందరావు, పిసిణి లక్ష్మణ, దన్నాన సీతారాం, పతివాడ సత్యం, కలిశెట్టి కన్నం నాయుడు, టేకి బ్రహ్మాజీ, పల్లె లక్ష్మణ, బవిరి ప్రదీప్, పిన్నింటి గౌరినాయుడు పాల్గొన్నారు.
- గార: శ్రీకూర్మం జంక్షన్‌లో పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి ఎంపీపీ గొండు రఘురామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి, కొయ్యాన నాగభూషణం, గొల్లంగి వెంకటేశ్వర్లు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.
- లావేరు: పెదలింగాలవలసలోని జగనన్న ప్రజా సేవ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొర్లె రామినాయుడు, శివాంగం నాగరాజు, నాయకులు మజ్జి సత్యం, గొర్లె సూర్యనారాయణ, జగ్గురోతు రాము, మీసాల నారాయణరావు, పతివాడ గురునాయుడు, చందక నాగరాజు, దన్నాన లక్ష్మం, చందక శివ, కె.శ్రీను, సూర్యనారాయణ, సత్యం, లక్ష్మణరావు పాల్గొన్నారు.
- జి.సిగడాం: జి.సిగడాంతోపాటు అన్ని పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణారావు, ఎస్సీ సెల్ కన్వీనర్ మామిడి బలరాం తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, నాయకులు



గార: పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



లావేరు: పెదలింగాలవలసలో జెండా ఎగురవేస్తున్న లుకలాపు అప్పలనాయుడు తదితరులు



జి.సిగడాం: మిఠాయిలు పంచిపెడుతున్న నాయకులు

ఆశాజనకంగా మొక్కజొన్న



మొక్కజొన్న పొత్తులు

- అధిక దిగుబడులతో ఆనందంలో రైతులు
- క్వింటాకు రూ.2 వేలకు పైగా మద్దతు ధర



పంటపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు(ఫైల్)

జి.సిగడాం: మొక్కజొన్న సాగు ఆశాజనకంగా కనిపిస్తోంది. వాతావరణం అనుకూలించి అధిక దిగుబడులు రావడంతో పాటు మార్కెట్‌లో సరైన మద్దతు ధర ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సీతంపేట, గేదెలపేట, నక్కపేట, పెంట, పాలఖండ్యాం, జాడ, డీఆర్‌వలస, నడిమివలస, బాతువ, జగన్నాథవలస, జి.సిగడాం తదితర గ్రామాల్లో సుమారు ఏడు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. అక్కడక్కడా చిన్నపాటి తెగుళ్ల కనిపించినా దిగుబడులపై ప్రభావం చూపలేదు. ఎకరాకు సుమారు రూ.15 వేలు మదుపు పెడితే 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడులు సాధిస్తున్నారు. మార్కెట్‌లో క్వింటాకు రూ.2 వేలకు పైగా మద్దతుధర పలకడంతో సుమారు రూ.50 వేలు వరకు ఆదాయం వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వస్తుండటంతో చాలామంది రైతులు మొక్కజొన్న పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటకు మార్కెట్‌లో సరైన మద్దతు ధర లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారు. మొక్కజొన్న క్వింటాకు రూ.800 నుంచి రూ.900 మాత్రమే మద్దతు ధర ఉండేది.

కష్టానికి తగ్గ ప్రతిఫలం

నాలుగేళ్లుగా మొక్కజొన్న సాగు చేస్తున్నాను. సుమారుగా ఆరు ఎకరాల్లో పంట వేశాను. ఈ ఏడాది రబీలోనూ పూర్తి స్థాయిలో మొక్కజొన్న పంటపైనే దృష్టి పెట్టాను. ఎకరాకు 30 బస్తాలకు పైగా దిగుబడి సాధిస్తున్నాం.

– ఎం.రామినాయుడు, పెంట, జి.సిగడాం

సూచనలిస్తున్నాం..

మొక్కజొన్న రైతులకు సలహా లు, సూచనలిస్తున్నాం. ఎప్పటికప్పుడు వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి సాగుపై అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు అనువైన పంటలను గుర్తించి పంట పొలాల్లో సాగు చేయిస్తున్నాం.

– వై.శారద, వ్యవసాయాధికారి, జి.సిగడాం

పోటీతత్వం అలవరుచుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరావు

లావేరు: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని లావేరు, మురపాక శాఖా గ్రంథాలయాల అధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. గ్రంథాలయాల్లో ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కథలు చెప్పడంతో పాటు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.

కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎ.గడ్డెయ్య, పి.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి



కుట్టుమిషన్ల వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

గార: ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఎల్.లింగరాజు అన్నారు. ఆదివారం బోరవానిపేటలో టైలరింగ్, డిజైనింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాటు శిక్షణ ఉంటుందని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కన్వీనర్ ఆర్.రామచందరరావు, జోనల్ కన్వీనర్ నాగేశ్వరరావు, పాతపట్నం కన్వీనర్ రమణ, మండల ఇన్‌చార్జి రామారావు, బోరవానిపేట భజన మండలి కన్వీనర్ నరసింహ రౌలే, సేవాదళ్ సమన్వయకర్త బి.సింహాచలం, ట్రైనర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

- ఎటువంటి లోపాలకు అవకాశం ఇవ్వొద్దు
- పోలింగ్ కేంద్రాల పరిశీలనలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



శ్రీకాకుళం పాతబస్టాండ్/రూరల్: టీపీఎం స్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



ఎచ్చెర్ల క్యాంపస్: పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సామగ్రి తరలిస్తున్న సిబ్బంది



ఎన్నికల సామగ్రిని చెక్ చేసుకుంటున్న సిబ్బంది

శ్రీకాకుళం పాతబస్టాండ్/శ్రీకాకుళం రూరల్:

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నందున పక్కా ఏర్పాట్లు చేసి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ సిబ్బందికి సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సౌకర్యాలు, ఏర్పాట్లపై ఆరా తీశారు. ఆయనతో పాటు తహసీల్దార్ వెంకటరావు, డీటీ శంకరరావు, సిబ్బంది ఉన్నారు.

- రణస్థలం: ఓటర్లకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు రణస్థలం తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం హైస్కూల్లో 66, 67 పోలింగ్ స్టేషన్లో ఎన్నికల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1662 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు.



పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్

- ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రం వద్ద నుంచి ఎన్నికల బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్‌ను బస్సుల ద్వారా ఇతర ప్రాంతాలకు పంపించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బి.లాఠకర్, జేసీ నవీన్ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు.
- జి.సిగడాం: మండల కేంద్రంలోని జి.సిగడాం ప్రాథమిక పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు, తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఎస్ఐ సామంతుల రామారావు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్ఓ భూపతి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.
- లావేరు: మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి అన్నారు. లావేరు హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్ఐ కోటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుందన్నారు. మండలంలో 1206 మంది పట్టభద్రుల ఓటర్లకు స్లిప్‌లు అందజేశామన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు లావేరు-2, లావేరు-1 సచివాలయాల వీఆర్వోలు టి.లక్ష్మణ, రమేష్, రమేష్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలకు బయలుదేరుతున్న సిబ్బంది



రణస్థలం: పోలింగ్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న అధికారులు



జి.సిగడాం: పోలింగ్ కేంద్రానికి చేరిన సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు



లావేరు: అధికారులకు సూచనలిస్తున్న తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తి



బ్యాలెట్ బాక్సులపై అవగాహన కల్పిస్తున్న ఎన్నికల సిబ్బంది